9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015


ప్రకటనల
కొరకు సంప్రదించండి
నెం: 94406 62699
www.rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 3, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 9- ఆదివారం 15, అక్టోబర్-2017



# త్వరలో రైతులకు 3వ విడత రుణమాఫీ

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు**

**రాజధాని వార్తలు ప్రతినిధి- అమరావతి :** కష్టాల్లో ఉన్న రైతుల్లో విశ్వాసం నింపేందుకే రుణమాఫీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పేర్కొన్నారు. రుణమాఫీ 3వ విడత చెల్లింపులపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుల రుణభారం రూ.24వేల కోట్లు ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రూ.50వేల వరకు ఒకేసారి రుణమాఫీ చేశామని, రూ.1.5 లక్షల వరకు రుణమాఫీని 5వాయిదాల్లో చెల్లిస్తున్నామన్నారు. 3వ విడతతో కలిపి ఇప్పటివరకు రూ.14వేల కోట్లు రైతులకు అందించామన్నారు. ఆత్మహత్య అనే ఆలోచనే రైతుల్లో రాకుండా చేసేందుకే రుణమాఫీ అని, రైతు సంతోషంగా ఉంటే గ్రామం సంతోషంగా ఉంటుందని చంద్రబాబు అన్నారు.19 సర్కిళ్లలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 149 ఏళ్ల టాటా గ్రూప్ చరిత్రలో తొలిసారి అతిపెద్ద ఒక టాటా గ్రూప్ మూతపడటం ఇదే మొదటిసారి. 1996లో ల్యాండ్‌లైన్ కార్యకలాపాలతో టాటా టెలిసర్వీసస్‌ను టాటా గ్రూప్ ఏర్పాటుచేసింది. దీని సీడీఎంఏ ఆపరేషన్లను 2002లో, జీఎస్ఎం సర్వీసులను 2008లో ప్రారంభించారు. ఎన్‌టీటీ డొకోమో నుంచి రూ.14వేల పెట్టుబడులను ఇది పొందింది.

**9న మెగా సీడ్ పార్క్‌కు శంకుస్థాపన**

కర్నూలులో మెగా సీడ్ పార్క్‌కు ఈనెల 9న శంఖుస్థాపన జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రుణమాఫీ 3వ విడత చెల్లింపులపై శనివారం ఆయన ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ మెగా సీడ్ పార్క్‌కు అయోవా విశ్వవిద్యాలయం సాంకేతిక తోడ్పాటు అందిస్తోందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయి విత్తనోత్పత్తి సంస్థలు 100కుపైగా రాబోతున్నాయని సీఎం తెలిపారు. రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్నిప్రోత్సహిస్తున్నామని, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించామని చంద్రబాబు తెలిపారు.

## 31న రాహుల్ కాంగ్రెస్ బాధ్యతలు?



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ పగ్గాలు యువనేత, పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీకి అప్పగించేందుకు రంగం సిద్ధమౌతోంది. ఈ నెలాఖరుకు ఆయన పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. 46 ఏళ్ళ రాహుల్ తన తల్లి సోనియా గాంధీ నుంచి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. దాదాపు 19 సంవత్సరాలుగా ఆమె ఆ పదవిలో కొనసాగుతున్నారు. అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్‌ను పార్టీ ప్రకటించనున్నదని, అవసరమైతే అక్టోబరు 15,20 తేదీల మధ్య ఎన్నిక నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. అధ్యక్ష పదవికి ఒకటి కన్నా ఎక్కవ నామినేషన్‌లు దాఖలైతే ఎన్నిక నిర్వహిస్తారు. ఆ తరువాత అనేక రాష్ట్రాలలో పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాకు స్థాయి ఎన్నికలను నిర్వహిస్తారు.కీలకమైన 2019 లోక్‌సభ ఎన్నికలకు రాహుల్‌ను ప్రధానంగా పేర్కొనేందుకు పార్టీకి సంస్థాగత మార్పులు ఎంతగానో దోహదపడతాయని భావిస్తున్నారు. దీపావళీ తరువాత పార్టీ అధ్యక్ష బాధ్యతలను రాహుల్‌గాంధీ చేపట్టే అవకాశాలున్నాయని కొద్ది రోజుల క్రితం పార్టీ రాజస్థాన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సచిన్ పైలెట్ తెలిపారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు రాహుల్ స్వీకరించటం ఇప్పటికే చాలా సార్లు వాయిదాపడింది.

# కృష్ణలంక సబ్‌వే వచ్చే నెల్లో ప్రారంభం

**రాజధాని వార్తలు ప్రతినిధి- విజయవాడ :** ఉమ్మడి రాష్ట్ర పాలకులు కేవలం హైదరాబాద్ అభివృద్ధినే తమ ఘనతగా అభివర్ణించుకుంటూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను పట్టించుకోలేదు. హైదరాబాదు అభివృద్ధి ఆంధ్రా నాయకులకు పేరు తెచ్చిపెట్టక పోగా దాన్ని దోచుకుంటున్నారనే నెపంతో రాష్ట్రాన్ని ముక్కలు చేసే అవకాశం కలిగింది. ఈ నేపథ్యంలో సచివాలయం వెలగపూడికి తరలిరావడంతో వాహనచోదకులు పలు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో రోడ్లను ఆధునీకరించ వలసి వచ్చింది. దానిలో భాగంగానే కృష్ణలంక సబ్‌వేను ఏడాదిన్నర క్రిందట ప్రారంభించారు.

గతేడాది మేలో ఈ సబ్‌వే నిర్మాణం ప్రారంభమైన దగ్గర నుంచి నత్తనడకన పనులు సాగడంతో 23,24 డివిజన్ ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. అప్రోచ్ రోడ్‌లు, ఫీడర్ రోడ్లు జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ కనకదుర్గ హై ఓవర్ చేరడానికి రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీంతో వాహన దారులకు



ఏడాదిన్నరగా కష్టాలు ప్రారంభం అయ్యాయి. 2 కి.మీ వరకు ఏదో ఒక చివర వరకు ప్రయాణించి తమ నివాసాలకు చేరుకోవలసిన వస్తోంది. పాదాచారులకు కూడా అదే పరిస్థితి కావడంతో వారంతా ఎక్కడో ఒక చోట ఫెన్సింగ్‌ను దూకి వెళ్లాల్సి వచ్చింది. దీనికి తోడు ఆర్&బి అధికారులు ఫీడర్ రోడ్ నుంచి జాతీయ రహదారికి అనధికార మెట్ల నిర్మాణం జరిపారు. కృష్ణలంక రోడ్డు క్రింద నుంచి వాహనాలు బందరు కాలువ బ్రిడ్జిను మీదుగా మహాత్మాగాంధీ రోడ్డు చేరుకోవడానికి స్థానికులంతా 3 సబ్‌వేలు ఉండాలని చాలా కాలం క్రిందట ప్రతిపాదించగా, అధికారులు మాత్రం ఒక్క సబ్‌వేనే నిర్మించారు.

దసరా మహోత్సవాల రద్దీని దృష్టిలో ఉంచుకొని సబ్‌వే పనులు తాత్కాలికంగా నిలిపి వేసిన అధికారులు ఇటీవల నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. స్లిప్‌రోడ్, రిట్టినింగ్ వాల్ పూర్తికాగానే నాలుగులైన్ల జాతీయరహదారి నుంచి ట్రాఫిక్‌ను అనుమతిస్తామని అధికారుల తెలుపుతున్నారు. రోడ్డు మధ్య నుంచి వీధిలైట్ల ఏర్పాటు వేగంగా జరుగుతున్నాయని నవంబరు మొదటివారాని అన్ని నిర్మాణ కార్యక్రమాలు పూర్తిచేస్తామని ఆర్ & బి సూపరింటెంటెంట్ ఇంజనీర్, ప్రాజెక్టు ఇన్‌ఛార్జి జీ జాన్ తెలిపారు. నాలుగు రోడ్ల జాతీయరహదారికి వాహనాలను అనుమతిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలుగుతాయని వాహనదారులను బందరు రోడ్డు నుంచి బ్రిడ్జి మీదుగా జాతీయ రహదారికి అనుమతిస్తామన్నారు.

## కోనసీమలో ముద్రగడ ఆత్మీయ పలకరింపు

**కాకినాడ:** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను కలవడానికి ఉద్యమ సమయంలో కిర్లంపూడికి ఆయన అభిమానులను రానీయకపోవడంతో ఆయన ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపడుతున్నారని కాపు జేఏసీ నేత వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు. ఏసుదాసు మాట్లాడుతూ ఈ నెల 8,9 తేదీల్లో ముద్రగడ కోనసీమలో పర్యటిస్తారన్నారు. కాపు ఉద్యమానికి మద్దతు పలికిన పి.గన్నవరం నియోజకవర్గంలోని అభిమానులను, కిర్లంపూడి రాకుండా పోలీసులు అడ్డుకున్న అభిమానులందరినీ ఆయన కలుస్తారని తెలిపారు. కాపు రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఈ ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నేతలు ఆకుల రామకృష్ణ, నల్లా విష్ణు, కల్వకొలను తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేత

**అనంతపురం/ హిందూపురం :** మండలంలో కొటిపి గ్రామపంచాయతీ జూమాకులపల్లికి చెందిన పలువురు యువకులు వైసీపీ నాయకులు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణాచల్‌రెడ్డి, మండల కన్వీనర్ అశ్వత్థనారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.అరుణాచల్‌రెడ్డికి జిల్లాస్థాయిలో పదవిని కట్టబెట్టడం ఆనందంగా ఉందన్నారు. అరుణాచల్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద సంఖ్యలో పార్టీలో చేరేందుకు మరికొందరు సిద్దంగా ఉన్నారన్నారు. వైసీపీ నాయకులు వడ్డి శ్రీరామప్ప, యువకులు నగేష్, బాలు, శంకర్, అంజనరావ్, అశోక్, తదితరులు పార్టీలో చేరారు.

## పోలీసులు సంయమనం పాటించాలి : రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ :** 'ఇది 21వ శతాబ్దం.. పోలీసులు ఎట్టిపరిస్థితుల్లో పాశవికంగా ఉండొద్దు. వారు ప్రజలతో సన్నిహిత వర్గంగా వ్యవహరించాలి' అని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అల్లర్లు, నిరసనలువంటి సందర్భాల్లో సవాల్‌గా మారిన అంశాల్లో సంయమనంతో, సహనంతో వ్యవహరించాలని సూచించారు. కేంద్ర పరిధిలోని రాష్ట్ర పరిధిలోని పోలీసులంతా కొత్త పరిజ్ఞానం, కొత్త సైకలాజికల్ సొల్యూషన్స్ అందిపుచ్చుకొని వాటి సాయంతో దాడులకు దిగే వారి, ఆందోళన చేసేవారి ఆలోచనల్లో మార్పు తీసుకురావాలని అన్నారు.ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిల్వర్ జుబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ఇక్కడ వారి నుద్దేశించి మాట్లాడారు. కులం పేరిట, మతంపేరిట, ప్రాంతాల పేరిట ఎవరు దాడులకు ప్రయత్నిస్తున్నారో వారిని ఈ బలగాలు గమనించాల్సిన అవసరం ఉందని సూచించారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు తమ బలాన్ని ఉపయోగించాల్సి ఉంటుందని తనకు కూడా తెలుసని, కానీ, అలాంటి సందర్భాల్లోకూడా వారు చూపించాల్సిన ఫోర్స్‌కంటే ఎక్కువగా ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## కష్టాలకడలి ఎదురీత



కష్టాలకడలిలో ఎదురీదుతున్న మయన్మార్ రోహింగ్యా ముస్లీములు. సైనికుల హింసాకాండ నుంచి తప్పించుకునేందుకు రఖైన్ రాష్ట్రంలోని మౌంగ్డాటౌన్‌షిప్ నదీప్రవాహంలో ప్రాణాలకు తెగించి ప్రయాణిస్తున్నారు.

# ఓటర్ల నమోదులో అప్రమత్తం

**రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి అనూప్ సింగ్**


**గుంటూరు :** రానున్న ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు ఇతర అంశాలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి అనూప్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లాలోని మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో చేపట్టనున్న ఇంటెన్సివ్ రివిజన్ ఎలక్ట్రోరల్ రోల్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేయాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాను 2018 జనవరి 20 నాటికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ 21నాటికి పోలింగ్ కేంద్రాల మార్కింగ్, నివాస గృహాల నంబర్ల జాబితా పూర్తి కావాలన్నారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, డీఆర్‌వో నాగబాబు పాల్గొన్నారు.

## 10న మండలి సమావేశం

**రాజధాని వార్తలు ప్రతినిధి- అమరావతి :** రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈ నెల 10వ తేదీ మంగళవారం సాయంత్రం 3 గంటలకు సచివాలయం బ్లాక్ 1లోని మంత్రి మండలి సమావేశ మందిరంలో జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ మంగళవారం తెలిపారు.


# కళలు, సైన్సు, హ్యుమనిటీస్‌లో డా. రామినేని ఫౌండేషన్ పురస్కారం -2017

**రాజధాని వార్తలు, విజయవాడ :** కళలు, సైన్సు, హ్యుమనిటీస్‌లో ప్రతిష్టాత్మక డా.రామినేని పౌండేషన్ పురస్కారాలను ఈ నెల 12 న విజయవాడల్లోని ఎ కన్వెన్షన్ సెంటరులో ప్రధానం చేయనున్నామని ఆ సంస్థ చైర్మన్ ధర్మప్రచారక్ రామినేని తెలిపారు. ఆయన తండ్రి రామినేని.అయ్యన్న చౌదరి పేరుతో ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్‌ను ఆయన 70వ పుట్టినరోజైన 1999సెప్టెంబరు 12ప్రారంభించామని ఆయన కుమారుడు , ప్రవాస భారతీయుడైన ధర్మప్రచారక్ వెల్లడించారు. పై రంగాల్లో ఈ ఏడాది విశేషకృషిచేసిన వారికి డా. అయ్యన్న చౌదరి రామినేని 88వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం 9.30 గంటలకు అవార్డులు అందచేస్తామన్నారు. అమెరికాలోని ఒహాయో, సిన్సినాటిలో స్థాపించబడిన ఈ ఫౌండేషన్ దేశ,విదేశాల్లో ఆయా రంగాల్లో విశిష్ట కృషి జరిపిన వారికి అందించబడుతోందన్నారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ రక్షణశాఖ మంత్రి ,గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ రానున్నారు.



అయ్యన్న చౌదరి రామినేని

## పురస్కార గ్రహీతలు




కె.వి. చౌదరి
సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్
(విశిష్ట పురస్కారం)



ప్రొఫెసర్ గీతా కె. వేముగంటి,
యం.డి. డీన్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
(విశేష పురస్కారం)



శ్రీ ఆర్. నారాయణ మూర్తి
పాపులర్ సినిమా ఆర్టిస్టు, డైరెక్టర్ ప్రొడ్యూసర్
(విశేష పురస్కారం)



పద్మశ్రీ ఆర్. నాగేశ్వరరావు
(సురభిబాబ్జి) పాపులర్ తెలుగు డ్రామా, థియేటర్ ఆర్టిస్టు, డైరెక్టర్.
(విశేష పురస్కారం)







# రాజధాని వార్తలు

## ఏరు దాటాక బోడిమల్లన్న

రానున్న ఎన్నికల్లో పూర్తి స్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లోకి రాబోతున్నానని జనసేనాని అధిపతి పవన్ కల్యాణ్ ట్వీట్ చేయగానే ఆయన అభిమానులు, జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు ఆయనకు మద్దతుగా రీట్వీట్ చేశారు. జనసేన అన్ని నియోజకవర్గాల్లో ఒంటరిగా బరిలో నిలుస్తుందని తెలియచేయడంతో తెలుగుదేశం మంత్రివర్గానికి కసి నషాళానికి చేరుకుంది. కార్మిక,పరిశ్రమలశాఖామంత్రి పితాని సత్యనారాయణ దీనిపై స్పందిస్తూ అసలు పవన్‌కల్యాణ్ ఎవరో తెలియదన్నారు. ఆర్నెల క్రితం ఇదే విషయంపై చర్చకు వచ్చినప్పుడు కేంద్ర విమానయాన మంత్రి అశోకగజపతిరాజు కూడా ఇదే విధంగా (ఇప్పుడుకూడా)సెలవిచ్చారు. అంటే ఏరు దాటేప్పుడు ఓడ మల్లన, దాటినతర్వాత బోడి మల్లన్న అన్నట్లుగా ఉందని వేరే చెప్పనక్కర్లేదు. రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని, ఉద్దానం బాధితులకోసం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పవన్‌కల్యాణ్ ఇంతకుముందే ప్రభుత్వాన్ని కోరారు. మంగళగిరి చేనేతకు అండగానిలుస్తానని, స్థానిక అగ్రికల్చర్ చదివిన వారికి మాత్రమే ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తదితర అంశాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే ఏ విషయంలోనూ చంద్రబాబు సీరియస్‌గా స్పందించిన దాఖలాలు లేవు.అగ్రివిద్యార్థులకు అనుగుణంగా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది.అన్నింటికన్నా ఎక్కువగా పవన్ స్పందించిన విషయం రాష్ట్రానికి ప్రత్యేక హోదాకావాలని,దీనికోసం అనంతపురం, కాకినాడల్లో భారీసభ నిర్వహించారు. విద్యార్థి, యువత నుంచి పెద్దఎత్తున మద్దతు కూడా లభించింది. అయితే ఆయన కేంద్రంపై చేసిన విమర్శలతో వెంకయ్యనాయుడు వ్యతిరేకం అయ్యారు. అసలు ఆయనకేం తెలుసు అన్నట్లు పవన్‌ను తూలనాడారు. ప్రధాని మోడీ ప్రకటించిన 'స్వచ్ఛతా సేవతా' కోసం బాహుబలి దర్శకుడు రాజమౌళి, హీరో ప్రభాస్, మోహన్‌బాబుకు లేఖలు రాశారుగాని, బీజేపీ-టీడీపీ మిత్రపక్షాల గెలుపు కోసం ప్రచారం చేసిన పవన్‌కల్యాణ్‌కు మాత్రం లేఖరాయకపోవడం ఉద్దేశ్యపూర్వకంగా చేసిన పనేనని తెలుసు. అంటే రాజకీయాలు ఎంత దారుణంగా ఉంటాయో దీన్ని బట్టి తెలుస్తోంది. అలా అని పవన్‌కల్యాణ్ రాష్ట్ర సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా మొత్తిన సందర్భాలు కూడా లేవు. ప్రస్తుతానికి పవన్‌కల్యాణ్ జనసేన పార్టీ విషయంలో సంయమనంతో వ్యవహరించాలని, పార్టీ అగ్రనాయకత్వం దీనిపై స్పందిస్తుందని చంద్రబాబు పార్టీవర్గాలకు ఆదేశించినా, రాజకీయ రంగంలో అసహనం ఎంతగా చెలరేగిపోయిందన్న విషయం దీంతో స్పష్టమవుతోంది. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం కోసం కాకుండా జనసేన స్వతంత్రంగా వ్యవహరిస్తే ఈ రాజకీయనాయకులు తట్టుకోగలరా.. ఇంకెన్ని అభాండాలు వేస్తారు. ఇంకెంత దూరం పోతారు అనేది అభిమానులు, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.





# శాసనసభకే హక్కుల సవరణ అధికారం



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది
98495 68901

### పౌరులు-చట్టాలు



28 కొన్ని చట్టాల చెల్లుబాటు (అధికరణం 31-బి)

భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో గల కొన్ని చట్టాలు, నిబంధనల్లో ఏ ఒకటి ప్రాథమికహక్కులకు విరుద్ధమనే కారణంతో రద్దు కావు. అలా భావించటం లేదా ఎప్పుడైనా రద్దు అవటం సాధ్యంకాదు. రాజ్యాంగంలోని 3వ భాగంలో ఈ ప్రాథమిక హక్కుల ప్రస్తావన ఉంది. కేవలం శాసనసభకి మాత్రమే వీటిని సవరించటం, తొలగించడానికి అధికారం ఉంది. ఏ కోర్టు డిక్రీ ట్రిబ్యునల్ ఆదేశాలు వీటికి వర్తించవు.

ఇంతవరకు 9వ షెడ్యూల్‌లో ఇలా రక్షణ ఛత్రాన్ని 202చట్టాలకు వర్తింపజేశారు. వీటిలో ప్రధానమైనది- భూసంస్కరణలు పరిశ్రమల నియంత్రణ అభివృద్ధి చట్టం 1951, 1969లో చేయబడిన ఏకాధిపత్యము, వ్యాపారని యంత్రణ చట్టం (Monopolies and Restrictive trade Practices act 1969) విదేశీ మారక ద్రవ్యనియంత్రణ చట్టం (The Foreign Exchange Regulation Ac) 1973, అత్యవసర సరుకుల చట్టం(The Essential commodities act)1955 వగైరాలు

ఆదేశికసూత్రాలకు అనుగుణంగా చట్టాలు( అధికరణం-31-ఈ)

రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే ఆదేశిక సూత్రాలకు (Directive Principles) అనుగుణంగా చేయబడే చట్టాలు చెల్లుబాటు అవుతాయి. రాష్ట్రాలు చేసే ఇలాంటి చట్టాలు రద్దు చేయడానికి14 మరియు 19 అధికరణల ద్వారా లభించే ప్రాథమిక హక్కులు ఉపయోగపడవు. అంటే ప్రాథమిక హక్కులను ఆసరాగా చేసుకుని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా రాష్ట్రాలు చేసే చట్టాలను రద్దు పరచడం వీలు కాదు, అయితే శాసనసభల్లో చేయబడే చట్టాలకు అధికరణం 31-ఈ వర్తించదు అయితే ఆ చట్టం రాష్ట్రపతి ఆమోదముద్ర పొందాల్సి ఉంటుంది.

(7)రాజ్యాంగ దిద్దుబాటు హక్కు : (అధికరణలు 32 నుండీ 35)(Right to Constitutional remidies)

- మూడవ భాగంలో కల్పించబడిన హక్కుల రక్షణ (అధికరణం 32)(Remidies for enforcement of rights conferred by part 3)

దీనిని రాజ్యాంగానికి 'ఆత్మ' (soul)గా చెబుతారు రక్షణలేని హక్కులవల్ల ఎలాంటి ఉపయోగమూ లేదు 32వ అధికరణం స్పష్టమైన,సదిగ్ధతలేని పదాలతో ప్రాథమిక హక్కుల రక్షణకు అవకాశం కల్పిస్తుంది,అవి


- ఈ అధికరణంలో చెప్పబడినవిధంగా హక్కుల రక్షణకు తగు పద్ధతిలో సుప్రీంకోర్టును ఆశ్రయించే హక్కు
- సుప్రీంకోర్టు ఈ అధికరణాన్నినుసరించి ఆదేశాలను ఇవ్వవచ్చు. అవి హెబియస్ కార్పస్, మాండమస్ ప్రొహిబిషన్ క్యోవారెంటో, సర్టియురరీలలో ఏదైనా కావొచ్చు
- క్లాజు(2) క్రింద సుప్రీంకోర్టు అధికారాలను భంగం కలుగకుండా పార్లమెంటు చట్టంద్వారా స్థానిక కోర్టులకు ఈ అధికారాన్ని కట్టబెట్టవచ్చు.
- రాజ్యాంగంలో చెప్పిబడినట్లు గాక ఇతర పద్ధతులలో ఈ హక్కును తొలగించడానికి వీలులేదు.

ఇవన్నీ చాలా కీలకమైన అంశాలు, పౌరులు తప్పక తెలుసుకు తీరాల్సిన రాజ్యాంగ విశేషాలు

(సశేషం)

## యోగి మతోన్మాదపాలన

# 'తాజ్'కు గ్రహణం



**న్యూఢిల్లీ :** శాశ్వత ప్రేమకు స్మారక చిహ్నంగా నిలిచిన తాజ్‌మహల్ ప్రపంచంలోని 8 వింతగా నిర్లక్ష్యానికి గురవుతోంది. రానురాను సందర్శకు సంఖ్య కూడా తగ్గిపోతోంది. దీనికి తోడు వాయు కాలుష్యం కారణంగా మార్బుల్ పసుపు రంగుతోకి మారుతోంది. ఇపుడు తాజ్ సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల హిందూ మతోన్మాద, కాషాయ దళం బీజేపీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. ప్రపంచ సాంస్కతిక వారసత్వ నిధులను అందుకోలేని దుస్థితిలో ఉంది. తాజ్ మహల్‌ను ముస్లిం ఆక్రమణదారులు నిర్మాణం జరపడమే దీనికి కారణమని విమర్శకులు పేర్కొంటున్నారు. ఇటీవల ఒక ర్యాలీలో కాషాయ హిందూ మతోన్మాది, రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 'తాజ్ మహల్ వంటి చిన్న నమూనాలు విదేశీ పర్యాటకులు సందర్శించడానికి మాత్రమే ఉపయోగపడతాయని, భారత సంస్కృతిని ప్రతిబింబించబోవని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రానున్న సంవత్సరంలో తన బడ్జెట్‌లో దేశంలో అతి పెద్ద పర్యాటక ప్రదేశమైన తాజ్ మహల్‌కు సాంస్కృతిక వారసత్వ నిధులను కేటా యించడంలేదు. ప్రతిపక్ష నుంచి నిరసనలు వచ్చినా పట్టించుకోకుండా పర్యాటక అధికార బ్రోచర్ నుంచి ఈ స్మారక చిహ్నాన్ని తొలగించేసింది. ఈ నేపథ్యంలో తాజ్ మహల్ లేకుండా పర్యాటక బ్రోచర్ ఉండటంపై అర్థమేమిటని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ ప్రశ్నించారు. 'పర్యాటకంపై ఒక బుక్‌లెట్ వేసి దాని నుంచి తాజ్ మహల్‌ను మినహాయించినట్లయితే, అది ఒక స్థాయిలో హాస్యం, మరొక స్థాయిలో విషాదం.' ' పర్యాటక జాబితా నుంచి తొలగించడమంటే పూర్తిగా మతపరమైన పక్షపాతం చూపడమే' అని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా 'తాజ్ మహల్ ప్రపంచ ఏడు వింతలలో ఒకటి. ఇది కేవలం ఉత్తరప్రదేశ్‌కే కాకుండా భారత దేశం మొత్తానికి ప్రాధాన్యం కలిగిన స్మారక చిహ్నం' అని ఆదిత్యనాథ్ ప్రిన్సిపల్ కార్యదర్శి అవన్షి అవస్థీ తెలిపారు. 'ఇది ఎప్పుడూ మా పర్యాటక విధానంలో కేంద్రంగా ఉంటుంది. అయితే మాకు కొన్ని కొత్త ప్రాజెక్టులు ఉన్నాయి' అని ఆయన చెప్పుకొచ్చారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన తెల్ల పాలరాతి సమాధిని 17వ శతాబ్ధంలో మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య స్మృతి చిహ్నంగా నిర్మాణం జరిపారు. భారత-ఇస్లాం వాస్తు కళలో అత్యుత్తమ ఉదాహరణగా తాజ్ మహల్ పరిగణించబడుతోంది. 'చెక్కిలి మీద నుంచి జారిన ఒక కన్నీటి చుక్క' అని భారత ప్రఖ్యాత కవి రవీంద్రనాథ్ ఠాగూర్ 'తాజ్'ను అభివర్ణించారు.


ఇదిలా ఉండగా ఈ వేసవిలో జాతీయ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధికార పర్యటక తర్వాత, తాజ్ మహల్ చుట్టూ పేదరిక పరిస్థితులు ఉన్నాయంటూ గోల్డెన్ స్టేట్ వారియర్స్ ఆటగాడు కెవిన్ డ్యురంట్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'నేను, తాజ్ మహల్ వరకు డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లినపుడు, అది, పవిత్ర స్థలంగా, అత్యంత శుభ్రంగా, సురక్షితంగా ఉంటుందని భావించారు. కానీ అది తప్పు అని అర్థమైంది.' అని అథ్లెటిక్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.'వీధుల మధ్యలో బురద, తలుపులు, కిటీకీలు లేని ఇళ్లు, నిర్మాణం పూర్తికాని ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు, వీధుల్లో పశువులు, కుక్కలు తిరగాడటం. ప్రపంచ ఏడు వింతలలో ఒకటైన తాజ్ మహల్ పరిసర ప్రాంతాల పరిస్థితి' అని ఆయన వివరించారు. అయితే తర్వాత తన వ్యాఖ్యలపై డ్యురంట్ ట్విట్టర్‌లో క్షమాపణ చెప్పాడు. ఆగ్రా పర్యాటక అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత పాలన యంత్రాంగం హిందూ ధార్మిక ప్రాంతాలకు అనుకూలంగా ఉండటం దురదృష్టకరం. తాజ్ మహల్ నిర్లక్ష్యానికి గురయ్యే అవకాశం ఉండవచ్చని చెప్పారు. ' మొఘల్ స్మారక చిహ్నాలు ఉన్న ఆగ్రాను పర్యాటక ప్రాంతంగా ప్రస్తుతం ప్రభుత్వం చూడటం లేదు. ఆ ప్రాంత అభివృద్ధికి నిధులను ప్రకటించలేదు. ఈ ప్రాంతంలో ఓరియెంటేషన్ సెంటర్, మొఘల్ మ్యూజియం ప్రారంభానికి మునుపటి ప్రభుత్వం ప్రణాళిక చేసింది. కానీ పూర్తిస్థాయిలో నిధులు సమకూరు తాయో లేదో అస్పష్టత నెలకొందని సక్సేనా వివరించారు. 'వార్షిక బడ్జెట్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు లేనట్లయితే, అది వేగంగా మరణిస్తుంది' అని ఆయన స్పష్టం చేశారు.

# అర్హులందరికీ గృహాలు

### 60 గజాల స్థలం ఇచ్చేందుకు సమాలోచన

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** ప్రస్తుతం ఉన్న పథకాలకి తోడు మరిన్ని పథకాలు జోడించాలని, నివాసయోగ్యం లేని వారిని గుర్తించి వారిని ఓ ఇంటివారిని చేస్తే ప్రభుత్వానికి ప్రజల నుంచి భారీ స్థాయిలో మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కేటగిరీలు వారిగా ఈ నివాసాల నిర్మాణాలు చేయాలని, గృహనిర్మాణ సంస్థ ద్వారా 12 లక్షల నివాసాలు కట్టించేందుకు సర్కార్ సిద్ధమయింది. అందులో భాగంగానే అక్టోబర్ 2న లక్ష గృహాల్లో గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించింది. మరో దశలో స్థలాల పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. జిల్లాల వారిగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని ఇప్పటికే ఆయా జిల్లాల పరిపాలన అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. కేంద్రం సహకారంతో చేపట్టే గృహ నిర్మాణాలు కాకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గృహ నిర్మాణాలు చేయాలనే తలంపులో చంద్రబాబు సర్కార్ వుంది. ప్రధానంగా నగర ప్రాంత ప్రభుత్వ స్థలాల్లో 100 గజాల్లోపు విస్తీర్ణంలో ఇళ్ళు నిర్మించుకున్న నిరుపేదలకి ఉచితంగా క్రమబద్దీకరణ జరిపేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మరోవైపు అర్హులైన ప్రజలకు 60 గజాల్లోపు స్థలాన్ని ఇచ్చే ప్రతిపాదనను రెవిన్యూ శాఖ ఆలోచన చేస్తోంది. ఇందుకు 3 వేల కోట్లు విలువైన భూమిని ఉచితంగా క్రమబద్ధికరించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ప్రధానంగా పింఛన్లు, ఆరోగ్యశ్రీ పథకాల తోపాటు నివాసయోగ్యంకూడా పేదల దరిచేరితే ప్రజల నుంచి ప్రభుత్వానికి మద్దతు పెరుగుతుందనే భావన సర్కార్‌లో వుంది. విశాఖలో భూపంపిణీనే ఆదర్శనంగా : తొలి విడతగా విశాఖపట్నంలో ప్రభుత్వం చేపట్టిన భూ పంపిణీ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టింది. మొత్తంగా 100 గజాల చొప్పున 30 వేల 686 మంది నిరుపేదలకు 4,763 కోట్ల విలువ గల భూమికి రాష్ట్ర వ్యాపంగా పట్టాల పంపిణీ చేసింది. అదే క్రమంలో రెండో విడత పట్టాల పంపిణీలో 15 వేల 840 మంది నిరుపేదలకు 1990 కోట్ల విలువ గల భూమిని పంపిణీ చేశారు. రాజధానిలోనూ : సీఆర్‌డీఏ పరిధిలోని రాజధాని ప్రాంతంలో ఇప్పటికే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశారు. మొత్తంగా 29 గ్రామాల్లో 5,240 మందికి నివాసాలు నిర్మించి ఇవ్వనుంది. చంద్రబాబు సర్కార్. అయితే దరఖాస్తులు భారీగా రావడంతో ముందుగా అనుకున్న దానికన్నా ఎక్కువగానే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. పేద ప్రజలకి సంక్షేమ పథకాలని మరింతగా చేరువచేసి కొద్దో గొప్పో వున్న వ్యతిరేకతను రూపుమాపే ప్రయత్నంలో మంత్రులు, టీడీపీ నేతలు నిమగ్నమయ్యారు.

# భవానీ ఐలాండ్‌కు మంచిరోజులు



**రాజధాని వార్తలు ప్రతినిధి-అమరావతి :** రాజధాని విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో ఆహ్లాదం కలిగించేందుకు రూ. 11.25 కోట్ల వ్యయంతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవానీ ఐలాండ్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతో 129 ఎకరాల విస్తీర్ణంలోని ఐలాండ్‌లలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుమతిం చాలని భావనీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) చీఫ్ ఉగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా భవానీ ఐలాండ్‌లో పర్యాటక అభివృద్ధి పనులతోపాటు పర్యాటకులకు తగినన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉండటంతో రూ. 11.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు పర్యాటకశాఖ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

**భవానీ ఐలాండ్‌లో చేపట్టే పనులు ఇవే**

129 ఎకరాల విస్తీర్ణంలోని భవానీ ఐలాండ్‌లో నాలుగు కిలోమీటర్ల మేర మార్గాల అభివృద్ధికి రూ. 2.75 కోట్లు ఐలాండ:లోని ప్రధాన కార్యక్రమాలు నిర్వహించే 50 ఎకరాలలో విద్యుదీకరణ, విద్యుత్ కాంతుల ఏర్పాటుకు రూ. 1.25 కోట్లు ఓవర్ హెడ్ ట్యాంక్ ఆర్ఓ ప్లాంట్‌తోపాటు తోటలు, టాయ్‌లెట్ బ్లాక్‌లకు నీటి సరఫరాకు రూ. కోటి గార్డెనింగ్ ల్యాండ్‌స్కేపింగ్, సెల్ఫీ పాయింట్, ఫౌంటెయిన్స్ సిట్టింగ్ ఏరేంజ్‌మెంట్స్ కోసం రూ. కోటి భవానీ ఐలాండ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు, 1,500 చదరపు మీటర్ల మేర ఐలాండ్ పరిరక్షణకు షీట్ పైలింగ్‌కు రూ. 2కోట్లు చిన్న పిల్లల ఆటస్థలం అభివృద్ధి, పరికరాలు, జెట్టీ పాయింట్స్, ఆధునిక టాయ్‌లెట్స్, ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటు, యానిమేషన్‌కు రూ. 2.25 కోట్ల భవానీ ఐలాండ్ వెనుక వైపు నుంచి పశువులు, ఆవులు రాకుండా, ఆక్రమణలను అడ్డుకునేందుకు ఫెన్సింగ్ ఏర్పాటుకు రూ. 50 లక్షలు భవానీ ఐలాండ్‌లో స్కేటింక్ రింక్ ఇండోర్ గేమ్స్ ఏర్పాటుతోపాటు డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటుకు రూ. కోటి చెల్లిస్తామన్నారు.

## మొండిబకాయిలు రాబట్టడమే ప్రధాన కర్తవ్యం

### ఎస్‌బీఐ నూతన చైర్మన్ రజనీష్ కుమార్



**న్యూఢిల్లీ :** దేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) నూతన చైర్మన్‌గా రజనీష్ కుమార్ పేరును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 1980లో ప్రొబెషనరీ అధికారిగా ఎస్‌బీఐలో చేరిన కుమార్, ప్రస్తుతం బ్యాంకులో మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుత చైర్మన్ అరుంధతీ భట్టాచార్య అక్టోబర్ 6న పదవీ విరమణ చేయగా, అక్టోబర్ 7 నుంచి మూడేళ్ల కాలంపాటు చైర్మన్‌గా కుమార్ నియమకానికి సంబంధించి కేంద్ర కేబినెట్‌కు చెందిన నియామకాల కమిటీ ఆమోదం తెలిపినట్లు వ్యక్తిగత, శిక్షణ( బీవొపీటీ) ఒక ప్రకటనలో పేర్కొంది. మొండిబాకాయిల రాబట్టడమే తన ప్రధాన కర్తవ్యమని రజనీష్ వెల్లడించారు.


## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కంచికచర్ల :** భారీ వర్షాలతో పాటు కృష్ణానదికి వరద ఉధృతి కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ ఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెవిన్యూ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఎలాంటి సమస్య తలెత్తినా 08678-274428 నంబర్‌కు వెంటనే సమాచారం అందించా లన్నారు. ఇప్పటికే రెవిన్యూ కార్యదర్శులను, ఆయా గ్రామాల్లో అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలకు తోడు మండలం చుట్టూ కృష్ణానది ప్రవహిస్తుండటం వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉన్న నేపథ్యంలో లంక భూములకు వెళ్లే వారు వాగులు, ఉపనదులు దాటేవారు పశువులను, జీవాలను మేపేవారు జాగరోకతతో ఉండాలన్నారు. కాగా మండలం లో తెల్లకార్డు దారులు ఈ నెల 10వ తేదీలోగా చంద్రన్న భీమాలో సభ్యత్వం పొందాలని ఆయన కోరారు.

## త్వరలో కొత్త రూ.100 నోటు!



**ముంబై :** భారతీయ రిజ్వర్ బ్యాంకు తాజాగా రూ. 200 నోటును కూడా ప్రవేశపెట్టింది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ రూ. 200 నోట్లను మార్కెట్లోకి ప్రవేశపెట్టడం పూర్తిచేయాలని భావిస్తోంది. అలాగే రీ డిజైన్ చేసిన కొత్త రూ. 100 నోటును ప్రవేశపెట్టాలని భావిస్తోంది. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న పాలనోట్లను క్రమేణా ఉపసంహరించుకుని, వాటి స్థానంలో కొత్తగా డిజైన్ చేసిన నోట్లను ప్రవేశపెట్టనుంది. అయితే కొత్త రూ.100 నోటు పరిమాణంలో ఎలాంటి మార్పులు చేయకుండా పాతవాటి మాదిరిగానే ముద్రించాలని ఆర్బీఐ నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త రూ.100 నోట్ల ముద్రణ చేపట్టాలని ఆర్బీఐ నిర్ణయించింది. గతేడాది నవంబరు 8 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న 86 శాతం పెద్ద నోట్లను రద్దుచేసిన విషయం తెలిసిందే. నోట్ల రద్దు తర్వాత 99 శాతం నగదు తిరిగి వెనక్కు వచ్చినట్లు ఆర్బీఐ ఇటీవలే ప్రకటించింది ఆర్బీఐ ప్రకటనతో విపక్షాలు కేంద్రంపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.



గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడి ఎస్సీ కాలని రెండవ రోడ్డు వెడల్పు కోసం సైడ్ వాల్ నిర్మిస్తున్న కూలీలు


## మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| రెస్టారెంట్స్ | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| రెస్టారెంట్స్ | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| షాప్స్ | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| షాప్స్ | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| షాప్స్ | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| షాప్స్ | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| షాప్స్ | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| షాప్స్ | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| షాప్స్ | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| ట్రేడర్స్ | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

### మ్యారేజీ లింగ్స్

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9948450761 |


## దేవాలయాల్లో దళిత పూజారులు

**తిరువనంతపురం :** కేరళ ట్రావన్‌కోర్ దేవస్వామ్ బోర్డు (టీడీబీ) ఆధ్వర్యంలోని దేవాలయాల్లో దళిత పూజారులు నియమితులు కాబోతున్నారు. 36 మంది బ్రాహ్మణేతరులను పూజారులుగా నియమించాలని కేరళ దేవస్వోమ్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఫారసు చేసింది. వీరిలో ఆరుగురు దళితులు ఉన్నారు. పూజారులుగా దళితులను నియమించాలని సిఫారసు చేయడం ఇదే తొలిసారి. పార్ట్‌టైమ్ పూజారుల నియమకం కోసం రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించినట్లు బోర్డు ప్రకటించింది. దేవస్వోమ్ మంత్రి కడకంపల్లి రామచంద్రన్ మాట్లాడుతూ నఅభ్యర్థుల ఎంపికలో అవినీతికి తావుండరాదని, రిజర్వేషన్ నిబంధనలు, ప్రతిభ ఆధారంగా నియామకాలు జరగాలని తెలిపారు. మొత్తం 62 మంది పూజారుల నియమకానికి బోర్డు సిఫారసు చేసింది. వీరిలో 26 మంది అగ్రకులస్థులున్నారు. బోర్డు ఆధ్వర్యంలో 1,248 దేవాలయాలు ఉన్నాయి. వీటిలో అయ్యప్పస్వామి దేవాలయం ఒకటి.

# అంతరంగం



ఆమె

సన్నగా, నాజుగ్గా, మెరుపుతీగలా ఉండే గుజరాతీ యువతి, 15 ఏళ్లకే మోడలింగ్‌లో లక్షరూపాయలు సంపాదించింది. షరా మాములుగా అక్కడి నుంచి సినిమాల్లోకి వచ్చింది. కేరీర్ ఉన్నత దశలో ఉండగానే తెలుగుహీరోతో ప్రేమలో పడింది. ఇంతకూ ఆమె ఎవరనుకుంటున్నారా పవన్‌కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్.

ప్రేమ స్వచ్ఛమైనది అంటారుగాని,అది జీవితాంతం వరకు నిలబెట్టుకునేది ఎంతమంది?

ప్రేమకు ఆకర్షణకు తేడాతెలియని వయస్సులో అతనికి అంతకుముందే పెళ్లయిన విషయం తెలిసి కూడా ఆమె నమ్మింది. సహజీవనం చేసింది. వారిద్దరికీ మధ్య వయస్సులో ఉన్న భారీ తేడాను కూడా పట్టించుకోలేదు. అ వారి ప్రేమకు సాక్ష్యంగా అకీరా నందన్ పుట్టాడు. అయితే విధిఆడిన నాటకంలో ఆమె నిలువునా మోసపోయింది.

వారి ప్రేమకు సాక్ష్యంగా అకీరా నందన్ పుట్టాడు. అయితే విధిఆడిన నాటకంలో ఆమె నిలువునా మోసపోయింది.

ఇదే సమయంలో పవన్‌కల్యాణ్ అన్న చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ నెలకొల్పారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు పశ్నించకుండా ఉండేందుకు పవన్‌కల్యాణ్ మొదటి భార్య (విశాఖకు చెందిన )నందినికి 5 కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించి, రేణుదేశాయ్‌ని కొడుకు అకీరా సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు. రోజులు గడుస్తున్నాయి. ఈపరిస్థితుల్లో మరొక అన్న భారీ సినిమా తీసి ఆర్థికంగా కుదేలై తీవ్ర ఆత్మనూన్యతకు గురయ్యాడు. పవన్‌కల్యాణ్ ఆయన్ను ఆర్థికంగా ఆదుకున్నాడు. తెలుగు చిత్రపరిశ్రమలో పవన్ కుటుంబానికే చెందిన టాప్ హీరో కుమారుడి పెళ్లి ధూం..ధాంగా జరిగింది. పవన్‌కల్యాణ్ ఖరీదైన కారును కానుకగా ఇచ్చాడు. ఇలా ఖర్చుపెట్టుకుంటూ పోతే పిల్లల విషయం ఏమిటని, తనను, పిల్లలను ఏ మాత్రం పట్టించుకోని వారికి భారీ సహాయాలా అని నిలదీసింది. మాటా మాటా



పెరిగింది. పిల్లల్ని తీసుకొని నిశ్శబ్ధంగా బయటకు నడిచింది. బహుశ ఆరోజు ఆమె అనుకుని ఉండవచ్చు, తనని బ్రతిమిలాడి వెనక్కు తీసుకెళతాడని, అయితే ఆమె ఊహించని విధంగా జరిగింది. కుటుంబ హీరోలు ఎవరూ వారి కాపురాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయలేదు. ఈ విషయాలేవి ప్రేక్షకులకు కూడా తెలీదు. అయితే పెళ్లివేడుకకు పవన్ ఒక్కడే హాజరవడంతో పత్రికలు ఆరా తీశాయి. తీగ లాగితే డొంకంతా కదిలి విషయం బయటకు పొక్కింది.

2013లో ఒక రోజు పవర్‌స్టార్ హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ రిజిస్ట్రార్ ఆఫీసులో సినిమాల్లో నటించే ఒక విదేశీ (రష్యా) నటి అన్నాలెజ్‌సేవాను పెళ్లిచేసుకున్నారని వార్త వచ్చింది. విలేకరులు నిజానిజాలు వెలికితీతకు బయలుదేరారు. పవన్‌కల్యాణ్ మూడో పెళ్లి నిజమే అనే నిజాన్ని నిగ్గుతేల్చింది. అభిమానులు నిట్టూరుర్చారు.

భార్యాభర్తలుగా విడిపోయినా తనసంతానానికి తల్లిదండ్రులుగా కలిసే ఉంటామని ఇంటర్వ్యూలో చెప్పారు. తన పిల్లలకు తండ్రిగా ఆమె గౌరవిస్తూనే వచ్చారు. అనేక సార్లు సోషల్ మీడియాలో వారి కుటుంబ చిత్రాలను పోస్టుచేసి తన ప్రేమను వ్యక్తం చేశారు. చాలా సార్లు అభిమానులు అడిగారు అన్న దగ్గరకు వచ్చెయ్యండి వదినా అంటూ.. మరొక వ్యక్తితో ముడివడిన ఆయన జీవితంలోకి రావడం ఎలా సాధ్యం వారి ఏకాంతాన్ని ఎలా భగ్నం చేస్తాం అంటూ ప్రశ్నించారు. ఇటీవల ఒక ఛానల్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్నప్పుడు అక్క వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లేటప్పటికి తెల్లవారుజాము 3 అయిందని, పిల్లలు ఆలనా పాలనా పట్టించుకోవడానికి, అనారోగ్యంలో తోడుగా ఉంటానని ఒకరుంటే బాగుంటుందని అని మనస్సులో మాట చెప్పారు. దీంతో పవన్ అభిమాన సంఘాలు రెచ్చిపోయిపెళ్లి చేసుకునేందుకు వీల్లేదని తెగేసి చెప్పాయి. ఈ పరిణామానికి ఆమె హృదయం బద్దలైంది. ఏడేళ్ళుగా ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోస్తున్న వ్యక్తిపై సమాజంలో ఇంత వివక్ష ఎలా నెలకొందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లులు మగపిల్లల్ని పెంచే విషయంలో జాగ్రత్తగా ఉండాలని రేణూ సూచిస్తున్నారు. ఆమె చెప్పింది ముమ్మాటికీ నిజమే దేశంలో సినీ హీరోకు కొదవలేదు. తన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక రియల్ హీరోగా తన కుమారుడు అకీరానందన్‌ను పెంచుతారని, అమ్మలందరికీ ఆమె ఆదర్శంగా నిలుస్తారని ఆకాంక్షిద్దాం...


## యూపీలో అత్యధిక లైసెన్సు తుపాకులు



**న్యూఢిల్లీ :** దేశంలో అత్యధిక లైసెన్సు తుపాకులు గల రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ గుర్తింపు పొందింది. ఆరాష్ట్రంలో 12.77 లక్షల గుర్తింపు పొందింది ఉండగా, ఉగ్రవాదుల బెడద పొంచి ఉన్న జమ్ముకాశ్మీర్‌లో 3.69 లక్షల మంది మాత్రమే తుపాకుల లైసెన్సు ఉంది. కేంద్ర హోంశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశం మొత్తం మీద 33,69,444 మందికి 2016 డిసెంబరు నాటికి గన్ లైసెన్సు ఉంది. వీటిలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 12,77. 914 మందికి ఉన్నాయి. వీరంతా వ్యక్తిగత భద్రతకోసం తుపాకీ లైసెన్సులు పొందినవారే. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరప్రదేశ్ జనాభా 19, 98,12,341కాగ మూడు శతబ్ధాలుగా జమ్ముకాశ్మీర్ ఉగ్రదాడులు కొనసాగుతున్నా అక్కడ 3,69,191 మందికి మాత్రమే చట్టంబద్ధంగా బోరు తుపాకులు కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాశ్మీర్ జనాభా 1, 25, 41, 302 అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 1980-90 దశకాల్లో పంజాబ్ తీవ్రవాదాన్ని ఎదెర్కొంది. దాని జనాభా 2,77,43,338గా ఉంది. మధ్యప్రదేశ్‌లో చట్టబద్ధంగా తుపాకీలు ఉన్నవారు 2, 47, 130 మందికీ ఉండగా హర్యానాలో 1.41, 926 మందికి తుపాకీ లైసెన్సులు ఉన్నాయి. రాజస్థాన్‌లో 1,33,968, కర్ణాటక 1, 13,631, మహరాష్ట్ర 84,050, బీహార్ 82,585, హిమాచల్ ప్రదుశ్ 77,069, ఉత్తరాఖండ్ 64,770 గుజరాత్ 60,784 పశ్చిమ బెంగాల్‌ల్లో 60, 525 మంది తుపాకీ లెసెన్సులు కలిగి ఉన్నారు. ఢిల్లీలో 38,754, నాగాలాండ్ 36,606 అరుణాచల్ ప్రదేశ్ 34,394 మణిపూర్ 26,836, తమిళనాడు 22, 532 ఒడిశా 20,588 మందికి చట్టబద్ధ తుపాకులు ఉన్నాయని గణంకాలు తెలుపుతున్నాయి కేంద్రపాలిత ప్రాంతాలైన డయ్యు,డామన్ దాద్రా, నగర్ హవేలీల్లో 125 మందికి మాత్రమే లైసెన్సు తుపాకీలు ఉన్నట్లు హోంశాఖ వెల్లడించింది.

## తమిళనాడుకు పూర్తికాలపు గవర్నర్

### బన్వరిలాల్ పురోహిత్ నియమకం



**చెన్నై :** రాజకీయ అనిశ్చితిలో చిక్కుకున్న తమిళనాడు రాష్ట్రానికి ఎట్టకేలకు పూర్తికాలపు గవర్నర్ నియామకం జరిగింది. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో కాంగ్రెస్‌తో రాజకీయ జీవితం ప్రారంభించి బీజేపీ ప్రముఖుడుగా ఉన్న బన్వరిలాల్ పురోహిత్‌ను గవర్నర్‌గా కేంద్రం ప్రకటించింది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి రాష్ట్ర అదనపు గవర్నర్ బాధ్యతలు నిర్వహిస్తున్న సీహెచ్ విద్యాసాగరరావు స్థానంలో పురోహిత్ బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 6వ తేదీ ఆయన చెన్నై వచ్చి అదే రోజు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర రాజకీయాలలో గవర్నర్ పాత్ర కీలకం కానున్న సమయంలో ప్రస్తుతం అస్సోం గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పురోహిత్ రాజ్‌భవన్‌కు రానున్నారు. 2016,ఆగస్టు 31న కె.రోశయ్య పదవీ కాలం ముగియడంతో నాటి నుంచి తమిళనాడుకు పూర్తికాలపు గవర్నర్ లేరు.

విదర్భ నుంచి లోక్‌సభకు మూడుసార్లు ఎంపీగా పని చేసిన పురోహిత్ నియమకం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. టీటీవీ దినకరన్ వర్గానికి చెందిన 18 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో విచారణకు కొన్ని రోజుల ముందు ఈ నియమకం ప్రాముఖ్యం సంతరించుకుంది తమిళనాడు గవర్నర్‌గా పురోహిత్ నియమకం జరిగిందని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ఒక పత్రికా ప్రకటన పేర్కొంది. విద్యాసాగరరావుకు ఒక కీలక బాధ్యత అప్పగించేందుకు పరిశీలన జరుగుతున్న సమయంలో పురోహిత్ నియమకం తమిళనాడు ప్రజలను, ఇతరులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ పదవికి కొన్ని నెలల క్రితం గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్, కేంద్ర మాజీ మంత్రి కల్‌రాజ్ మిశ్రాల పేర్లు వినిపించాయి.

## నోట్ల రద్దు తర్వాత భారీగా నగదు

### జమచేసిన వారి జాబితా సిద్ధం

### కేంద్రానికి అందజేసిన 13 బ్యాంకులు

**బిజినెస్**

**న్యూఢిల్లీ :** గత ఏడాది నవంబరు 8వ తేదీన వెయ్యి, 500 రూపాయల నోట్ల రద్దు తర్వాత బ్యాంకులలో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు చేసిన వారికి సంబంధించిన సమాచారాన్ని 13 బ్యాంకులు అందజేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దాదాపు 5800 అనుమానాస్పద కంపెనీలు పెద్ద మొత్తంలో డిపాజిట్లు చేశాయని బ్యాంకు అధికారులు గుర్తించారు. 5800 డొల్ల కంపెనీలకు చెందిన 13.140 బ్యాంకు ఖాతాల్లో దాదాపు రూ.4574కోట్లు డిపాజిట్ అయ్యాయి. అయితే, వెంటనే అందులో నుంచి రూ.4,552 కోట్లను విత్‌డ్రా చేసినట్లు కేంద్ర పేర్కొంది. ఇప్పటికే కంపెనీ ఆఫ్ రిజిస్ట్రార్ (ఆర్‌వోసీ) దాదాపు 2,09,032 డొల్ల కంపెనీల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. ఒక కంపెనీకి అత్యధికంగా 2,134 బ్యాంకు ఖాతాలు ఉండగా.. మరికొన్నింటికి 900, 300 ఖాతాలు ఉన్నాయి. ఎక్కువ కంపెనీలకు 100కు పైగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడించింది. కొన్ని కంపెనీల బ్యాంకు ఖాతాల్లో అప్పులు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖాతాల నుంచి కోట్లలో నగదు జమ కావడం, విత్‌డ్రా జరిగినట్లు గుర్తించారు. డొల్ల కంపెనీలను గుర్తించి వాటిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ చర్యలను వేగమంతం చేసింది. ఈ నేపథ్యంలోనే నోట్ల రద్దు తర్వాత ఏయే బ్యాంకుల్లో ఎక్కువ మొత్తంలో నగదు జమ అయ్యిందనే వాటికి సంబంధించిన వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖ వెలికి తీస్తోంది.

## ఓటీ కోసం బ్యాంక్ సిబ్బంది

# సమ్మె సైరన్

**న్యూఢిల్లీ:** కేంద్రప్రభుత్వం పెద్దనోట్లను రద్దుచేస్తున్నట్టు ఒక్కసారిగా ప్రకటించి దేశప్రజలను కరెన్సీ కష్టాల పాల్జేసింది. దాంతో పాత నోట్లను మార్చుకొని కొత్త నోట్లను తీసుకునేందుకు ప్రజలు బ్యాంకుల ముందర బారులుతీరారు. ఈనేపథ్యంలో కార్యలయాల పనివేళలు, ఆఫ్‌లు అన్నపరిమితులు లేకుండా ప్రభుత్వరంగ బ్యాంకుల సిబ్బంది రేయింబవళ్లు పనిచేశారు. ఆ సంక్షోభ సమయంలో ఓవర్ టైంమ్‌తో పాటు ఆఫ్‌లు లేకుండా అదనపు పనివేళల్లో. పనిచేూూసినందుకు ఇవ్వాల్సిన వేతనాన్ని ఇప్పటివరుకు వారికి చెల్లించకపోవడంపై బ్యాంకు ఉద్యోగుల యూనియన్లు మండిపడుతున్నాయి. ఉద్యోగుల ఓటీ చెల్లింపు వెంటనే చెల్లించకపోతే సమ్మెకు దిగుతామంటూ హెచ్చరిస్తున్నాయి. కొన్ని చోట్ల బ్యాంకు సిబ్బంది 14 గంటలపాటు నిర్విరామంగా పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. సెలవులు, ఆఫ్‌లు రద్దు అయి రేయింబవళ్లు పనిచేస్తూ ఆకస్మిక పరిస్థితులను అధిగమించేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. అయితే ఇది జరిగిన 11 నెలలు గడిచినా ఆ మూడు నెలలపాటు అదనపు గంటలు పనిచేసిన మెజారిటీ సిబ్బందికి ఓటీ డబ్బులు లభించలేదు. ప్రస్తుతానికి 8 అక్షల మంది ఉద్యోగులు ఆయా బ్యాంకులతో ముడిపడి ఉన్నారు. అయితే జీతబకాయిలు చెల్లించాల్సిన సిబ్బంది నాలుగు లక్షల మందిని బ్యాంకు అంచనా. ఆయా ఉద్యోగుల వేతన ప్యాకేజీని బట్టి అదనంగా పనిచేసిన ఒక్కో గంటకు రూ.100 నుంచి రూ.300 వరకు రావాలి. 'ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. బకాయిలను చెల్లించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం. ముందుగా ప్రకటించినట్టు ూసమ్మెకు దిగుతాం. న్యాయచర్యలు తీసుకుంటాం' అని ఆలిండియా బ్యాంక్స్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం తెలిపారు. ఈ విషయాన్ని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ దృష్టికీ తీసుకువెళ్ళినట్టు తెలిపాయి.

## టాటా గ్రూప్ మరో కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ :** టాటా గ్రూప్ తన 21 ఏళ్ల ఫోన్ సర్వీసు వెంచర్ టాటా టెలిసర్వీసస్‌కు ఇక స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. వైర్‌లెస్ వ్యాపారాలను మూసివేయనున్నట్టు టాటా గ్రూప్ శుక్రవారం ప్రభుత్వానికి తెలిపింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అధికారులను కలిసిన టాటా గ్రూప్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ సౌరభ్ అగర్వాల్, టాటా టెలిసర్వీసస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనాథ్, ఇతర ఎగ్జిక్యూటివ్‌లు ఈ విషయంపై చర్చలు జరిపినట్టు తెలిసింది. ప్రస్తుతం తాము కలిగి ఉన్న స్పెక్ట్రమ్ హోల్డింగ్స్‌ను విక్రయించాలని భావిస్తున్నట్టు టాటా టెలిసర్వీసస్ టాటా గ్రూప్ టెలికాం యూనిట్ వెల్లడించింది. ఈ ప్రక్రియను నెలలోగా ప్రారంభించనున్నట్టు ఈ విషయం తెలిసిన సంబంధిత వర్గాలు చెప్పాయి. ఒక్కసారి ఈ ప్రక్రియను వారు ప్రారంభిస్తే 60 రోజుల్లో మొత్తం పూర్తిచేస్తారని పేర్కొన్నాయి. గంటన్నరకు పైగా డీఓటీ అధికారులతో టాటా గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లు సమావేశమయ్యారు. ఇతర డిపార్ట్‌మెంట్లకు కూడా ఇదే విషయంపై సమాచారం అందించనున్నట్టు పేర్కొన్నారు. టాటా టెలిసర్వీసస్‌కు మొత్తం భారత్‌లో 19 సర్కిళ్లలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 149 ఏళ్ల టాటా గ్రూప్ చరిత్రలో తొలిసారి అతిపెద్ద ఒక టాటా గ్రూప్ మూతపడటం ఇదే మొదటిసారి. 1996లో ల్యాండ్‌లైన్ కార్యకలాపాలతో టాటా టెలిసర్వీసస్‌ను టాటా గ్రూప్ ఏర్పాటుచేసింది. దీని సీడీఎంఏ ఆపరేషన్లను 2002లో, జీఎస్‌ఎం సర్వీసులను 2008లో ప్రారంభించారు. ఎన్‌టీటీ డొకోమో నుంచి రూ.14వేల పెట్టుబడులను ఇది పొందింది.

## ఇండియన్ బ్యాంక్ లోన్ మేళా


**హైదరాబాద్ :** ప్రస్తుత పండుగ సీజన్‌లో గృహ రుణాలు, వాహన రుణాలను విరివిగా అందించేందుకు ఇండియన్ బ్యాంక్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ఒక మొబైల్ వ్యాన్ ద్వారా కొనుగోలు దారులకు మరింత చేరువవుతోంది. జంటనగరాల్లో ఈ మొబైల్ వ్యాన్ పర్యటిస్తోంది. ఎవరైనా రుణాలు కావాల్సివస్తే తక్షణమే ఈ మొబైల్ వ్యాన్‌లోని బ్యాంకు సిబ్బందిని సంప్రదిస్తే వారు అన్ని పత్రాలను పరిశీలించి రుణాలను మంజూరు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ మనోహర్ ప్రారంభించారు. పండుగ సీజన్‌లో పలు సంస్థలు పెద్ద ఎత్తున గణనీయంగా పెరగనుంది. అయితే, కొనుగోలు చేయాలంటే రుణం అవసరమవుతుంది. ఆ రుణాలను అందించే బాధ్యతను ఇండియన్ బ్యాంక్ తీసుకుంది. గృహ రుణాలను 8.35 శాతం వడ్డీకీ, వాహన రుణాలను రూ.9 శాతం వడ్డీకి అందించనుంది.

## నోట్ల రద్దుపై రెహమాన్ పాట



**చెన్నై :** పెద్దనోట్లు రద్దుతో ప్రజలు పడిన పాట్లపై ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఓ పాటను రూపొందించారు. పెద్ద నోట్ల రద్దు సమయంలో ప్రజల మానసిక ఆలోచనలు, వారి ఆర్థిక ఇబ్బందుల ఆధారంగా 'ది ఫ్లయింగ్ లోటస్' అనే పాటను ఆయన మార్కెట్లో విడుదల చేశారు. ఇది 19 నిమిషాల నిడివి ఉంది. ఈ పాట రాజకీయ పరంగా కాకుండా.. కళాత్మకంగా పాడానని రెహమాన్ వివరించారు. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం దేశంలో పెద్ద పరిణామమని, దేశాభివృద్ధికి సంబంధించిన ఈ అంశంపై తాను తన కళ ద్వారా స్పందించాలనుకున్నానని వ్యాఖ్యానించారు.

# అమలుకాని కనీస వేతనాలు




**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** సచివాలయం సాక్షిగా హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. వెలగపూడి సచివాలయం ఐదు బ్లాకులు, అసెంబ్లీ భవనంతో రాష్ట్ర పాలనలో కీలక పాత్ర పోషిస్తోంది. అటువంటి భవనంతో రాష్ట్ర పాలనలో కీలక పాత్ర పోషిస్తోంది. అటువంటి సచివాలయంలో ఎంతో మంది కూలీలు నిత్యం పరిశుభ్రత కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. అయితే వెలగపూడి సచివాలయ పరిశుభ్రతలో భాగస్వాములుగా నిలిచే ఈ కార్మికుల కనీస హక్కులని కోల్పోతున్నారు. రోజూ పొలం పనులకు వెళ్లి ఉపాధి పొందుతూ ఉండే రాజధాని గ్రామాల్లోని వారు భూములు కాస్తా రాజధాని నిర్మాణానికి ఇవ్వడంతో ఉపాధి కరువైంది. ఈ క్రమంలో సచివాలయంలో హౌస్‌కీపింగ్ విభాగంలో పనిచేసేందుకు సీఆర్‌డీఏ ద్వారా నియమితులయ్యారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) సైతం సచివాలయానికి సంబంధించిన శుభ్రత వ్యవహారాలని ఓ కాంట్రాక్టరుకు అప్పగించింది. దీంతో గ్రామాల్లోని ఆశావాములైన మహిళలను, యువకులను హౌస్‌కీపింగ్ విభాగం ద్వారా కాంట్రాక్టరు విధుల్లోకి తీసుకున్నారు. ఇక్కడే అసు కథ ప్రారంభమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సమయపాలన మరిచి చాకిరి చేసినా పారిశుధ్య సిబ్బందికి సరిపడ వేతనాలు చెల్లించడం లేదు. కనీస వేతనాలు ఇవ్వకపోగా సౌకర్యాల కల్పనలోనూ నిర్లక్ష్య వైఖరి కనబడుతోంది.

**అతి తక్కువ వేతనాలు....**

సుమారు రెండు వంద మంది సచివాలయంలోని బ్లాకులలో విధులు నిర్వహిస్తున్నారు. బ్లాకుకు వచ్చి 21 నుంచి 25 మంది వరకు సచివాలయం ప్రాంగణం పరిపాలన భవనాలను పరిశుభ్రంగా ఉంచడంతో నిమగ్నమౌతున్నారు. వీరిలో స్వీపర్లు, స్కావెంజర్లు, మిషన్ ఆపరేటర్లు, గదులు తుడిచేవారు ఇలా విభాగాలుగా ఏర్పడి తమ తమ విధులు నిర్వహిస్తుంటారు.

మొత్తంగా కాంట్రాక్టర్ ద్వారా నడిచే ఈ హౌస్ కీపింగ్ విభాగంపైనే సచివాలయ శుభ్రత ఆధారపడి ఉంది. అయితే వీరికి నెలకు చెల్లించే వేతనం రూ.7500. ఇందులో రూ.1500 వరకు ఈఎస్ఐ,

### హక్కులు కోల్పోతున్న కార్మికులు

పీఎఫ్ కటింగ్‌ల పేరిట కోత విధిస్తున్నారు. అన్ని పోనూ ఒక్కొక్కరికి నెలకి రూ.6 వేలు జీతం అందుతుంది. రోజుకు రూ.200 చొప్పున లెక్కగట్టి మరీ చెల్లిస్తున్నారు. పైగా 12 గంటల పైనే విధులు నిర్వరిస్తున్నారు. దీన్ని బట్టి పనికి తగ్గ వేతనం ఏ మాత్రం అందటం లేదనేది సృష్టమవుతోంది.

**151 జీవోలో ఏముందంటే....!**

ూకార్మికులకు కనీస వేతనాల కోసం ఏర్పడిన 151 జీవో మాత్రం కనీస వేతనం రూ.12 వేలు అందించాలని స్పష్టం చేస్తోంది. 08-08-2016 న అమలులోకి వచ్చిన ఈ జీవో ప్రకారం సచివాలయంలోని పారిశుధ్య సిబ్బందికి రూ.12 వేలు వేతనాలు అందించాలి. అయితే కార్మిక శాఖ చట్టాన్ని అనుసరించి చూసినా సదరు సచివాలయ కార్మికులకు కాంట్రాక్టు సంస్థ అందిస్తోంది. అతి తక్కువ వేతనం. ప్రజల సంక్షేమమే లక్ష్యం. కార్మికులకు అండగా ఉంటామంటూ వ్యాఖ్యానించే మంత్రి వర్యులకు ఈ విషయం తెలియలేదా? లేక మనకెందుకులే అని మిన్నకున్నారా అనేది ప్రశ్నార్థకం. కార్మిక చట్టాలని ఉల్లంఘిస్తూ సాక్షాత్తు ఏపీ సచివాలయాన్ని ఇందుకు వేదికగా చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## కాలమ్

### " శరీర భాగాలు - ఉపయోగాలు "

తల - తాకట్టు పెట్టుకోవడానికి
గడ్డం - పట్టుకుని బతిమాలాడడానికి
ముక్కు oooo- పిండి వసూలు చేయడానికి
వీపు - విమానం మోత మోగించడానికి
కాలు - బలపం కట్టుకుని తిరగడానికి
కాళ్లు - పట్టుకుని బతిమాలాడడానికి
అరికాలు - దాని మంట తలకెక్కించుకోడానికి
కళ్ళు - నిప్పులు పోసుకోవడానికి
భుజాలు - గుమ్మడి కాయ దొంగెవరంటే తడుముకోవడానికి
చెంప - చెల్లుమనిపించడానికి
వేలు - ఎత్తి చూడడానికి
చేతులు- జోడించి నమస్కరించడానికి
అరచేయి - వైకుంఠం చూపించడానికి
పొట్ట - తిప్పలకోసం
నడుము - వంచి పనిచేయడానికి
నొసలు - చిట్లించడానికి
టోటల్‌గా దేహం - తనువు చాలించటానికి..

---

## అదే తేడా!

**ఉ**న్నవ లక్ష్మీనారాయణ " మాలపల్లి" రాశాడు, చలం" మాదిగమ్మాయి" రాశాడు. ఐలయ్య " కోమటోళ్ళ" రాశాడు. ఇందులో మాల మాదిగలు సమాజంలో శారీరక శ్రమదోపిడీ, మానసిక హింసకు, అణచివేతకు గురికాబడిన, ఆర్థిక వనరులులేని కులాలు. 'మాదిగమ్మాయి' రాసినా 'మాలపల్లి' రాసినా ఆయా పుస్తకాలులోని అన్ని అంశాలు సదరు కులాలకు సంబంధించి పూర్తి పాజిటివ్‌గా ఏమీ లేవు. కానీ ఆ రెండు కులాలూ పుస్తకాలపై నానా యాగీ చేయలేదు. రచయితలను చంపుతామనీ నరుకుతామనీ బెదిరించిందీ లేదు. అంబేద్కర్ చేతిలోని రాజ్యాంగం పుస్తకం చూసి పుస్తకం విలువ తెలుసుకున్నాయి. పుస్తకాన్ని పుస్తకంగా చూశాయి. పుస్తకం లేకపోతే, చదువు లేకపోతే సమాజంలో వాటి స్థానం ఏమిటో, ఎలాంటి వివక్షకు, మోసానికి గురవుతారో అంబేద్కర్‌గారి జీవిత చరిత్ర నుంచి నేర్చుకున్నాయి. పుస్తకం విలువనూ చదువు విలువనూ నేర్చుకున్నాయి. పుస్తకాలను అక్కున చేర్చుకున్నాయి.
ఐలయ్య గారి " కోమటోళ్ళ" పుస్తకాన్ని కోమట్లు పుస్తకంగా చూడలేకపోతున్నారు. వ్యాపారం పేరుతో ఆర్థిక వనరులను గుప్పెట్లో పెట్టుకుని ఆర్థికంగా పరిపుష్టి సాధించిన వారు తరతరాలుగా వాళ్లు సాగించిన సామాజిక, సాంఘిక, ఆర్థిక అణచివేత చరిత్రను బ్రాహ్మణులతో పాటు కలసి కొనసాగించిన అంటరానితనం అనే దురాచారాన్ని వాళ్లు పుస్తక రూపంలో చూడలేకపోతున్నారు.
పుస్తకాన్ని పుస్తకంగా చూడలేకపోతున్నారు.
పుస్తకాన్ని, పుస్తక రచయితకూ మత విద్వేష రంగు పులుముతున్నారు.
పుస్తకాన్ని పుస్తంగా చరిత్రగా కాకుండా మతానికి కులానికి జోడించి చూడటం సరికాదు.
గాంధీ ఎస్సీలను "హరిజనులు" అన్నా పరవాలేదు కానీ కోమట్లును మాత్రం వస్తువుల అక్రమ నిల్వలు చేసినా, అక్రమ సరుకు రవాణా చేసినా, కొన్న వస్తువులను బిల్లులు ఇవ్వకుండా జీరో బిజినెస్ చేసినా "స్మగ్లర్లు" అని మాత్రం అనకూడదు.వారి దృష్టిలో హరిజనులు అనే పదం కన్నా స్మగ్లర్లు అనేదే పెద్ద బూతు మరి.

**అదే తేడా....**

**చదువుకోసం తపించే వారికి**
**- డబ్బు కోసం తపించే వారికి ఉన్న తేడా....**
**అణచివేసిన వారికి**
**- అణచివేయబడిన వారికి ఉన్న తేడా..**
**పుస్తకాలు రాసేవారికి**
**- చించి పొట్లాలు కట్టేవారికీ ఉన్న తేడా...**


---

**ఎవరైనా ఇంటి దగ్గరికి వచ్చి, మేము గవర్నమెంట్ హాస్పటల్ నుంచి వచ్చాము, ఇన్సులిన్, విటమిన్స్ ఇంజక్షన్ వేస్తాము అని చెప్తే, తొందరపడి వేయించుకోవద్దు. టెర్రరిస్టు గ్రూప్ ఈ విధంగా వచ్చి ఎయిడ్స్ ఇంజక్షన్లు వేస్తున్నారంట. జాగ్రత్త... మీకు సంబంధించిన అన్ని గ్రూప్‌లకు పంపండి.**
**ఈ సమాచారాన్ని మీ బంధుమిత్రులు అందరికి పంపి నేరాల నియంత్రణకు పోలీసు వారికి సహకరించగలరు.**


ఇట్లు
విజయవాడ సిటీ పోలీసు


# మాజీ ప్రధాని చంద్రశేఖర్ బాటలో మోడీ..!

**1991లో దేశానికి మూడు వారాల అత్యవసర దిగుమతుల కోసం సమాజ్‌వాదీ జనతాపార్టీ చంద్రశేఖర్ ప్రభుత్వం దేశంలోని 67 టన్నుల బంగారాన్ని, మరొకొంత వెండిని ప్రపంచ విపణిలో తాకట్టు పెట్టింది. 30 టన్నుల బంగారాన్ని బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండ్‌లో, మరో 37 టన్నుల బంగారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌లో తాకట్టు పెట్టి 600 మిలియన్ డాలర్లను తెచ్చింది. ఇది జీర్ణించుకోలేని ప్రజలు ఆ పార్టీకి మంగళం పాడారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం పయనం కూడా అదే దిశలో సాగడం దేశ ప్రజలను కలవరపెడుతోంది.**


చంద్రశేఖర్


అరవింద్ పనగారియా


డా.సుర్జీత్ భల్లా


రఘురామ్ రాజన్


మోడీ

కిందపడినా పైన చెయ్యినాదేగా అనే మనస్థత్వంతో మోడీ ఉంటారు. దేశాన్ని దివాళా దశగా పరుగులెత్తించినా తమ ప్రభుత్వం చేసింది సరైనదేనని సమర్థించుకుంటారు. ఆర్థిక అధ్యయనం (ఎకనామిక్ సర్వే), ఆర్బీఐ సర్వే, ఎస్బీఐ నివేదిక వంటి సంస్థల పూర్వగణాంకాలను కూడా తిరస్కరించడం ఆయనకే చెల్లింది. స్థూల ఉత్పత్తి (జీడీపీ) 3.5 శాతానికి పతనమవడం, 2015-16లో 9 శాతంగా నమోదైన పారిశ్రామిక ఉత్పత్తి సూచి 2017 ఏప్రిల్ -జూలై మధ్యకాలానికి 1.7 శాతానికి పతనమవడం భారత ప్రజలను వేధిస్తోంది. ఇంతకాలం కాంగ్రెస్ దోచుకు తిందని విమర్శల వెల్లువ పారించిన మోడీ ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. స్వంత పార్టీ నేతలే దీనిపై ధిక్కార స్వరం వినిపించడం బీజేపీకి పెద్ద ఎదురు దెబ్బ. **మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా క్షీణిస్తున్న దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రధానిని నిలదీయటం, అంతకు ముందే సుబ్రమణ్యస్వామి ఆర్థిక విధానాలపై హెచ్చరించడం, ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక కార్యకలాపాలు సాగించాలని బాలివుడ్ నటుడు, బీజేపీ సీనియర్ నేత శతృఘ్న సిన్హా వ్యాఖ్యానించడం ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీలను ఇరకాటంలో పడేసింది.**

ప్రధాని దుందుడుకు చర్య నోట్లరద్దుతో దేశం అతలాకుతలమై ప్రజలంతా ఒక్కసారిగా బిచ్చగాళ్లలా మారిపోయారు. చిన్న, మధ్యకారు పరిశ్రమలను తీవ్రంగా నష్టపరిచింది. పంట పండి రైతుల చేతికి డబ్బులు చేకూరతామన్న సమయంలో అర్థాంతరంగా నోట్ల రద్దు చేయటంతో ఇప్పటి వరకు పంట కొనుగోలు దారులు రైతులకు పైకం చెల్లించలేదు. ఆర్థిక వ్యవస్థపై అనుభవం, ఆలోచన లేని ప్రధాని, తన పాలనలో నాలుగేళ్ల తర్వాత ఆర్థిక సలహా మండలిని ఏర్పాటు చేయడం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది. యూపీఏ హయాంలో ప్రపంచంలో ప్రముఖ ఆర్థికవేత్తగా గుర్తింపు తెచ్చుకున్న మన్మోహన్‌సింగ్ ఆర్థిక సలహా మండలిని ఏర్పాటు చేసుకొని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రంగరాజన్ ఛైర్మన్‌గా నియమించారు. అంతకు ముందు ప్రభుత్వాలు కూడా జాతీయ ఆర్థిక సలహా మండలిని ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాని మోడీ మాత్రం తనకు సలహా మండలి అవసరం లేదని, తనకు తానే గొప్ప ఆర్థిక విధాన రూపశిల్పిగా ప్రకటించుకున్నారు. తన గుజరాత్ నమూన విధానాలపై ప్రశంస విధానాలకు 'మోడీనామిక్స్' అని భజన పరుట కీర్తించడంతో పొంగిపోయారు. ఆయన ఏకపక్ష నిర్ణయాల ఫలితాలు ఇప్పుడు ఆయనకే దెబ్బకొట్టాయి. ప్రస్తుతం ప్రణాళిక సంఘం సభ్యుడు బిబేక్‌దేబ్ రాయ్ ఛైర్మన్‌గా ఆర్థిక సలహా మండలి ఏర్పాటు చేశారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉపయోగించుకుంది. రిజర్వు బ్యాంకు మాజీ ఛైర్మన్ రఘురామ్ రాజన్ సలహాను ప్రధాని ఏ మాత్రం పట్టించుకోలేదు. ఆయన పెద్ద నోట్ల రద్దును తీవ్రంగా వ్యతిరేకించి ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యారు. ఉర్జిత పటేల్ తానా అంటే తందానాగా వ్యవహారించి దేశాన్ని దివాళా దిశగా నడిపారన్న అపప్రద కూడుగట్టుకున్నారు. గుజరాత్‌లో మోడీ ఆర్థిక విధానాలను పొగడిన అరవింద్ పనగారియా నీతి అయోగ్ తొలి ఛైర్మన్‌గా తప్పుకున్నారు. ఇందుకు మోడీ విధివిధానాలు, ఏకపక్ష నిర్ణయాలని వేరే చెప్పనక్కర్లేదు. ఆర్థిక వ్యవస్థ మందగొడిగా మారడంతో జాతీయ ఆర్థిక మండలి ఏర్పాటుకు కారణమైంది. యూపీ హయాంలో 7.2 ఆర్థిక వృద్ధితో చైనాకు ముచ్చెమటలు పోయించిన భారత్ ప్రస్తుతం ఏప్రిల్ జూన్‌లో 5.7 శాతానికి పడిపోయింది. ప్రధాని విదేశ పర్యటనలు ఫలితం కూడా శూన్యమే. **అమెరికా చెందిన న్యూయార్క్ టైమ్స్, లండన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ మోడీ ఆర్థిక విధానాలను ఎండగట్టాయి.**

దేశ పారిశ్రామిక ఉత్పత్తి ప్రతిఏటా 1.2 శాతానికి ఎగబాకుతుండగా ప్రస్తుతం 1.2 శాతానికి పడిపోయింది. ఏడాదికి కోటి ఉద్యోగుల కల్పన 2.31 లక్షలకు తేలింది.

వడ్డీరేట్లు తగ్గించి చిన్న,మధ్య తరహా సంస్థలను ఆదుకోవాలని 99% మందికి ఉద్యోగాలు కల్పన వీటి వల్లేనని జరుగుతుందని గతేడాది సుబ్రహ్మణ్య స్వామి లేఖ రాస్తూ 20 ఏళ్ళలో ఎన్నడూ లేనట్లుగా ప్రైవేటు పెట్టుబడి తగ్గిపోయిందన్నారు. పారిశ్రామిక ఉత్పత్తి పడిపోయి. వ్యవసాయ సంక్షోభంలో పడిందని యశ్వంత్ సిన్హా ఆరోపించారు. వ్యాపారవేత్తలు బ్యాంకులకు కోట్లాది రూపాయలు రుణాల ఎగవేతకు పాల్పడినా అరుణ్ జైట్లీ వారిని ఏమీ చేయలేకపోయారు.

ఇదే విషయంపై నూతన ఆర్థిక సలహామండలి సభ్యుడు డా.సుర్జీత్ భల్లా కూడా విమర్శించారు. ఆయన ఇంతకు ముందు మోడీ నామిక్స్‌ను, గుజరాత్ నమూనాను సమర్థించేవారు.

**ప్రముఖ జర్నలిస్టు మాజీ మంత్రి అరుణ్‌శౌరి ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ 70 ఏళ్ల భారతివనిలో ఏ ప్రధాని చేయని ఘోర తప్పిద మోడీ చేశారన్నారు. ఆర్ఎస్.ఎస్ రైతు విభాగం కిసాన్ మోర్చ ఆర్ఎస్.ఎస్ 2019లో బీజేపీ మళ్లీ గన విజయం సాధిస్తుందని అనుకోవడం భ్రమేనని తెలిపింది.**

నల్ల ధనం తెస్తానని, ఏడాదికి కోటి ఉద్యోగాల కల్పన, రైతులకు స్వామినాధన్ సిఫార్సులు అమలు చేసి రెట్టింపు ఆదాయం వచ్చేటట్టు చేస్తాననడం వాగాడంబరమేనని తేలిపోయింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినా దాని ఫలితాలు వినియోగదారులకు చేరలేదు. అసలు చమురు ధరలు తగ్గకపోతే భారత ఆర్థిక వ్యవస్థ ఫల్టీ కోట్టేదని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక వేత్తలు చెబుతున్నారు.

- ఖాన్

### నోట్ల రద్దు, జీఎస్‌టీపై 'పవార్ ' పంచ్....!

దేశ ఆర్థిక ముందగమనంపై వ్యక్తమవుతున్నా ఆందోళనలకు ఎన్‌సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ వంతపాడారు. మోడీ సర్కార్‌ను తప్పుపట్టారు. సరైన సన్నాహాలు లేకుండా పెద్దనోట్ల రద్దు నిర్ణయం, జీఎస్‌టీ అమలు చేపట్టడమే ప్రస్తుత ఆర్థిక దుస్థితికి కారణమని అన్నారు. పవార్ మీడియాతో మాట్లాడుతూ 'దేశంలో పెట్టుబడుల వాతావరణం ఏ మాత్రం బాగోలేదని, నూతన పెట్టుబడుల రావడంలేదని, 'మేక్ ఇన్ ఇండియా' మొదట ఆకర్షణీయంగానే కనబడినా దాని డొల్లతనం ఇప్పుడిప్పుడే బయటపడుతోందన్నారు.

### జీఎస్టీ పై హర్భజన్ సింగ్ సెటైర్లు

హోటల్‌ల్లో తిని బిల్లుకట్టేటప్పుడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మనతోకూర్చుని తిన్న అనుభూతికి గురవుతున్నానని, రెండు జీఎస్టీలతో ప్రత్యేక ఆహ్వానితులుగా ఇద్దరు ఉన్న విషయాన్ని ఆయన ట్వీట్ చేయగా, నెటిజన్లు వాటికి మద్దతుగా ట్వీట్లు చేశారు. ఈ ట్వీట్ వైరల్ అయింది.

# విట్‌లో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు





రాజధాని ప్రాంతంలో ప్రముఖ విద్యాసంస్థల్లో ఒకటైన విట్‌లో 3రోజులపాటు స్వచ్ఛసేవా కార్యక్రమాలు జరిగాయి. జేఎంసీ ఛైర్మన్ మొఫత్‌రాజ్ మునోత్ జి జన్మదినాన్ని పురస్కరించుకొని, ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు సంస్థ మేనేజర్ హరిబాబు రెడ్డి రాజధాని వార్తలకు తెలిపారు. స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడోరోజు బ్లడ్‌డొనేషన్ క్యాంప్ నిర్వంచి, సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థకు అందజేశామని రెడ్డి వెల్లడించారు.ప్రతి ఏడాది కంపెనీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

- రాజధాని వార్తలు ప్రతినిధి, ఐనవోలు

# ఓ కమలా తిన్నాచాలు




ఏ కార్పోరేట్ హాస్పిటల్ లోనైనా వైద్యం చేయించుకుంటూ వుంటే ముందు బాంతాడంత పోరావున్న మందుల లిస్టు వుంటుంది. అలాగే నీరసంగా ఉందన్నా సరే బోలెడన్ని విటమిన్ టాబ్లెట్లుంటాయి లిస్టులో కానీ ఎన్నెన్నో సహజమైన పదార్థాలు వుండగా వాటి ద్వారానే పోషకాలు అందుకోవాలి గానీ విటమిన్ లతో పనేమిటని అంటున్నారు ఎక్స్ పర్ట్స్. ఇప్పుడు 'సి' విటమిన్ తో రోగనిరోధక శక్తి పెరుగుతుందిఅంటే ఓ కప్పు స్ట్రాబెర్రీలు, ఓ ఎరుపు లేదా పసుపు కాప్సికం, ఓ కివీ పండు, ఓ కప్పు బ్రోకలి లేదా సగం బొప్పాయి పదితిన్నా ఆ రోజుకు సరిపడా 'సి' విటమిన్ శరీరానికి లభిస్తుంది. కనీసం ఓ కమలా పండు తిన్నా శరీరానికి లభిస్తుంది. కనీసం ఓ కమలాపండు తిన్నా చాలు అంతే గానీ మాత్రలతో శరీరానికి శక్తి ఇవ్వాలన్నా ఆలోచన మానుకోండి అంటున్నారు ఎక్స్ పర్ట్స్.

### ముఖ సౌందర్యానికి తులసి



తులసి తో ఎన్నో ప్రయోజనాలున్నాయి కానీ అన్నింటికంటే ప్రముఖమైనదితులసి ఒక ఔషదంలో మంచి మేదికేటెడ్ క్రీమ్ లాగా మొహం పై మొటిమలు, దద్దుర్లు, నల్ల మచ్చలను మాయం చేస్తుంది. ఈ మందు తయ్యారు చాలా సింపుల్. తులసి ఆకులను పేస్టూ లా చేసి అందుల టమాటో గుజ్జు కలిపి దాన్ని పేస్ మాస్క్ లా వేసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్ళతో శుభ్రం చేస్తే చాలు. అలాగే తులసి ఆకు గుజ్జు, పాలు కలిపి లేదా తులసి ఆకు గుజ్జు , పెరుగు, తేనె కలిపి కొన్ని ఫేస్ మాస్కులు తయ్యారు చేసుకోవచ్చు. బొప్పాయి గుజ్జులో తులసి ఆకు గుజ్జు కలిపి, బాగా పండిన అరటి పండు లో తులసి ఆకు గుజ్జు కలిపి ఫేస్ మాస్క్ వేసుకుంటూ వుంటే మచ్చలు శాశ్వతంగా పోతాయి. ఒక్క సారి తులసి ఆకులు ఎందబెట్టి పొడి చేసుకుని వాడుకోవచ్చు.

### బిగ్‌బితో సింధు.. రూ. 2లక్షల విరాళం



**ముంబై :** ఒలంపిక్ పతాక విజేత, భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. సోనీ టీవీలో బాలీవుడ్ బిగ్‌బి అమితాబ్ బచ్చన్ అతిథిగా వ్యహహరిస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' షోలో సింధు తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. సింధూ తన అక్కతో ఆడిన ఈ గేమ్‌లో బిగ్‌బీ అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పి రూ.25 లక్షలు గెలుచుకున్నారు. అయితే షో ప్రారంభానికి ముందు కోచ్ పుల్లెల గోపిచంద్ నుంచి ప్రత్యేక మెసేజ్‌తో ఆమె ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ షోలో పాల్గొనే ముందే సింధు గెలుచుకున్న ప్రైజ్‌మనీ పేద క్యాన్సర్ బాధితులకు అందజేస్తానని ప్రకటించారు.

### 8న మహిళా కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**రాజధాని వార్తలు ప్రతినిధి, గుంటూరు :** సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్(జేకేసీ) ఆధ్వర్యంలో ఈ నెల 8న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ పుల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐడియా సెల్యూలర్‌లో కాల్ ఆపరేటర్లు, కంప్యూటర్ అపరేటర్లగా పనిచేసేందుకు ఇంటర్ ఆ పైన విద్యార్హత కలిగి 25 ఏళ్ల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, సంబంధిత జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు కాపీలతో 8న ఉదయం 10 గంటలకు జేకేసీలో హాజరు కావాలని సూచించారు.

### ఉచిత వైద్యశిబిరం

**రాజధాని వార్తలు ప్రతినిధి, గుంటూరు :** సర్వీస్‌హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్‌టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత రెటినోపతి వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ తాతా సేవకుమార్ తెలిపారు. స్థానిక బ్రాడీపేట రెండోలైన్‌లోని ఎస్‌హెచ్‌ఓ సంస్థ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్యశిబిరం జరుగుతుందన్నారు.

### దీపావళికి తపాలా శాఖ ఆఫర్!

**చెన్నై :** దీపావళిని పురస్కరించుకుని తపాలా కేంద్రాల్లో బాణసంచా విక్రయానికి బదులుగా స్వీట్ కూపన్లు విక్రయంచాలని తపాలాశాఖ నిర్ణయించింది. ప్రతి ఏడాది దీపావళి పండుగ సందర్భంగా ప్రముఖ బాణసంచా సంస్థల బాణసంచాను తపాలాశాఖ విక్రయించేంది. దీనికి కూపన్‌లను తపాలా కార్యాలయాల్లో పొంది ఆయా సంస్థల బాణసంచాలను దుకాణాలలో తీసుకోవచ్చు. నేరుగా దుకాణాల్లో కొనుగోలు చేయడం కన్నా, ధర చౌకగా ఉంటుంది. కూపన్లు రూ.500, రూ.1000, రూ.2 వేలల్లో లభ్యమయ్యేవి. వీటికి 10 శాతం రాయితీ కూడా ఉండేది. సాధారణంగా ఈ విక్రయాలు తపాలా కార్యాలయాల్లో దీపావళికి 10 రోజుల ముందే ప్రారంభమయ్యేవి.

### వచ్చేనెల ఉర్జిత్‌తో పార్లమెంట్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ :** ఫైనాన్షియల్ రిలుల్యూషన్ డిపాజిట్ (ఎఫ్‌ఆర్‌డీఐ) బిల్లుపై ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ పార్లమెంటరీ కమిటీలో వచ్చేనెల వివరణ ఇవ్వనున్నారు. ఈ బిల్లును బ్యాంకు యూనియన్లు వ్యతిరేకించడమే కాకుండా, తక్షణమూ దీన్ని అడ్డు కోవాలని ఆర్థిక మంత్రిని కోరడంతో పార్లమెంటరీ కమిటీ దీనిపై వివరణ ఇవ్వాలని ఉర్జిత్‌ను కోరింది. వివరణను ఉభయసభల సంయుక్త కమిటీల ముందు ఉంచనుంది. ఈ బిల్లుతో ప్రభుత్వ బ్యాంకుల అధికారాలన్నీ కాలరాస్తున్నారని యూనియన్లు వ్యతిరేకిస్తున్నాయి.


## గుంటూరు స్పెషల్ పికిల్స్




కె.కృష్ణ కుమారి

94406 74126, 85007 14099





# ప్రేమికుల పెళ్లి

నాగచైతన్య-సమంత ఓసారి పెళ్లి చేసుకున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల 52 నిమిషాలకు సమంత మెడలో మూడుముళ్లు వేశాడు చైతూ. శనివారం క్రిస్టియన్ పద్ధతిలో పెళ్లి చేసుకోబోతున్నారు. ఈ తతంగం సాయంత్రం 5.30 నుంచి కాబోతోంది. మొదటి రోజు పెళ్లి వేడుకలో చాలా విశేషాలు చోటుచేసుకున్నాయి. అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలు రెండూ ఎలాంటి అమరికలు లేకుండా ఫుల్‌గా ఎంజాయ్ చేశాయి. సురేష్ బాబు, సమంత కలిసి సంగీత్ లో భాగంగా స్టెప్పులేయడం హైలెట్. ఇక నాగార్జున రెండో కొడుకు అఖిల్.. పెళ్లి పెద్దలా అన్నీతానై అతిథులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోవడం మరో హైలెట్. నాగార్జున-అమల కలిసి దగ్గరుండి నాగచైతన్య పెళ్లిని శాస్త్రోక్తంగా జరిపించారు. గోవాలో బీచ్ పక్కన ఓపెన్ టాప్ లో చిన్నచిన్న టెంట్లు వేసి స్టయిలిష్ గా పెళ్లి చేశారు. ఓవైపు పెళ్లి సంప్రదాయబద్ధంగా జరిగినా.. అతిథి సత్కారాలు మాత్రం వెస్ట్రన్ టైపులో సాగిపోయాయి. అంటే ఎంజాయ్ చేసేవాళ్లు చేయొచ్చు.. పెళ్లి చూడాలనుకునేవాళ్లు చూడొచ్చన్నమాట. పెళ్లికి సంబంధించి ఫోటోలు మాత్రం కొన్నే బయటకొచ్చాయి. నాగచైతన్య-సమంత 2 రోజుల పెళ్లి వేడుకలు ముగుస్తాయి. హైదరాబాద్ తిరిగొచ్చిన తర్వాత రిసెప్షన్ తేదీని ప్రకటిస్తారు. గ్రాండ్ గా జరగనున్న రిసెప్షన్ కు సినీ, రాజకీయ ప్రముఖులంతా హాజరవుతారు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18